జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
ఆదివారం 17 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## గ్రూప్-3 పరీక్షలకు
# ఏర్పాట్లు పూర్తి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, నవంబర్ 16 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రతి మూడు కేంద్రాలకు ఒకరు చొప్పున 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ 2లో

# అట్టహాసంగా 'ఈషా గ్రామోత్సవం' ప్రారంభం









**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవం శనివారం ఈషా ఫౌండేషన్ వాలంటీర్స్ కిషోర్ రాథోడ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి వెలిగించి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈషా ఫౌండేషన్ సంస్థ జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈషా ఫౌండేషన్ మెంబర్ వసంత గీత మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. మొదటి రోజు నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో 30 టీములు పాల్గొనగా ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.9వేలు, రెండో బహుమతిగా రూ.6వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు, నాలుగో బహుమతిగా రూ.2 వేలు అందజేయనున్నారు. అలాగే రెండో రోజైన ఆదివారం మహిళలకు త్రో బాల్ క్రీడలు నిర్వహించనున్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.3వేలు, మూడో బహుమతిగా రూ.2వేలు, నాలుగో బహుమతిగా రూ.2వేలు, నాలుగో బహుమతిగా రూ.1500 ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ సభ్యులు కిషోర్ రాథోడ్, డాక్టర్ ఇంద్రాక్షి, పృథ్విరాజ్, సిద్ధూ పవర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కూటమి మాయమాటలు నమ్మి మోసపోయి గోసపడొదు

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**భారతీయ జనతా మహాయుత కూటమి ఆధ్వర్యంలో భోకర్ తాలూకా పాలజ్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చౌహన్ గారితో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక, తెలంగాణలో గ్యారంటీల పేరుతో మోసం చేసి వందరోజుల్లో అమలు చేస్తానని సంవత్సరం కావొస్తున్న ఇప్పటికి ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన దిక్కు లేదన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలలో ప్రజల విశ్వసాన్ని కోల్పోయి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 8 బిజెపి స్థానాలను గెలిపించారని గుర్తు చేసారు, కాంగ్రెస్ 60 ఏళ్ల పాలన అవినీతి కుంభకొనాల మయం అన్నారుఅటువంటి పాలనకు భారత దేశ ప్రజలు ఎప్పుడో చరమగీతం పాడారని అన్నారు, మరాఠ ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మిమోసపోయి గోసపడొద్దని అన్నారు.బిజెపి కేంద్రప్రభుత్వం నరేంద్రమోదీ గారి నాయకత్వంలో భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు, అవస్ యోజన, ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ సన్మాన్ యోజన, ఇలా అనేక పథకాలు చిట్టాచివరి పేదోనికి ఎలాంటి అవినీతి లేకుండా అందుతున్నాయి అన్నారు.

# పకడ్బందీగా కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, నవంబర్ 16 : అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ జిల్లాలో పకడ్బందీగా కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లాలో మొత్తం 469988 నివాస గృహాలకు గాను శనివారం సాయంత్రం నాటికి 295436 ఇళ్లలో వివరాల సేకరణ జరిగిందని, 62.86 శాతం సర్వే పూర్తయ్యిందని వివరించారు. జిల్లాలోని నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 3453 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి, ఒక్కో బ్లాక్ పరిధిలోని ప్రతి ఇంటిని ఎన్యూమరేటర్లు సందర్శిస్తూ పక్కాగా సర్వే నిర్వహించేలా నిశిత పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. 358 మంది సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తూ, ఎన్యూమరేటర్లకు అవసరమైన సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీడీఓలు, తహసీల్దార్లు కూడా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నారని వివరించారు. నిర్ణీత గడువులోపు జిల్లాలో ఇంటింటి సర్వే ప్రక్రియను సమగ్ర వివరాల సేకరణతో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరిస్తూ, ఎన్యూమరేటర్లకు నిర్దేశిత వివరాలను అందించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, నవంబర్ 16 : మాక్లూర్ మండలం మాణిక్ భండార్ లో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంటదివెంట ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుంది తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగు నీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను, మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని, అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట మెప్మా పీ.డీ రాజేందర్, కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఆలయాల వద్ద కూడా నీచ రాజకీయాలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :**టిఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత ఆ నేతలకు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు మతిస్థిమితం కోల్పోయి ప్రముఖ ఆలయాల వద్ద కూడా నీచ రాజకీయాలకు పాల్పరుగుతున్నారని, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచించారు. వాస్తవానికి రథోత్సవానికి భక్తులు అధికంగా రావడం,కొంత మంది భక్తులు రథోత్సవాన్ని చూడాలనే తొందరలో వాహనాలను రోడ్డుకి ఇరువైపులా నిలపడం ద్వారా, మరో ముగ్గురు రాంగ్ రూట్లో రావడం ద్వారా రద్దీకి కారణమైంది. రథోస్తవ సమయంలో పోలీసులు ఎక్కువ మంది పైకి వెళ్లడం వల్ల కింద ఈ సమస్య నెలకొందని అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులను పంపి ప్రశాంత్ రెడ్డిని మాత్రమే ఆపారు అని భగవంతుని దగ్గర ఉండి మాట్లాడటం తగదన్నారు. .వాస్తవానికి టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, తాను, ముత్యాల సునీల్ కూడా దాదాపు 2 కిలోమీటర్లు నడిచి వెళ్ళామని ప్రశాంత్ తెల్సుకుంటే బాగుంటుందన్నారు. దేవుని కోసం మనం వెళ్ళాలి కానీ మన కోసం దేవుడు ఆగడని ? విషయం గుర్తుంచుకోవాలని, కానీ ప్రశాంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. ఆలయాల వద్ద రాజకీయాలు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి తన విలువలు తగ్గించుకోవద్దని హితవు పలికారు.



# విలేకరుల కు ఘనంగా సన్మానం









**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు శనివారం నవీపేట మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా తహసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో నాగనాథ్, ఎంఈఓ అశోక్, హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మెరుగైన సమాజం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి శ్రమ ఆమోఘమని ప్రశంసించారు. ప్రపంచం తో జరుగుతున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నది విలేకరులని కొనియాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు అధికారులను చేరవేస్తారని అన్నారు. అధికారులకు ప్రజలకు వారదిలా పని చేస్తున్నారని తెలిపారు. పత్రిక యజమాన్యాలు, మరియు ప్రజాప్రతినిధుల ఒత్తిడిలను తట్టుకొని ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలబడతారని తెలిపారు. తదనంతరం మొక్కలను నాటారు, ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పిఆర్టియు మండల అధ్యక్షుడు, భూమయ్య, ప్రధాన కార్యదర్శి, శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలకు

# ఏర్పాట్లు పూర్తి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, నవంబర్ 16 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రతి మూడు కేంద్రాలకు ఒకరు చొప్పున 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

- **ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

ఆర్మూర్ మార్గంలో అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యూ.బీ(రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా, ఈ నెల 17, 18 తేదీలలో గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించబడిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యు.బీ పనులు జరుగుతున్నందున నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నెల రోజుల పాటు నిజామాబాద్ - ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలను దారిమళ్లించడం జరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్-3 పరీక్షల కోసం ఆర్మూర్ వైపు వెళ్లాల్సిన వారు, ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయం కంటే ముందుగానే బయలుదేరాలని కలెక్టర్ సూచించారు.

# గడుగు ను సన్మానించిన సెపక్ తక్రా జిల్లా కమిటీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :**శనివారం రాష్ట్ర ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ గా ఎంపికైన జిల్లా కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్ ను జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగాధరి సంజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం సతీష్ రెడ్డి, తాడేం మాజీ సర్పంచ్ జలంధర్ రెడ్డి గడుగు గంగాధర్ ను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ మున్ముందు మరిన్ని పదవులు ఆశించాలని అలాగే క్రీడాలకు మీ సహకారం అందించాలని కోరడం జరిగింది.

# దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలి













- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, నవంబర్ 16 : ఆరోగ్యాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగంగా మల్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సహృద్భావ వాతావరణానికి బాటలు వేస్తాయని అన్నారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ మాస్టర్స్ బాడ్మింటన్ టోర్నమెంట్-2024 క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనునిత్యం దైనందిన కార్యకలాపాలలో నిమగ్నమై ఉండే వివిధ వర్గాల వారికి మానసికోల్లాసానికి అందించేందుకు క్రీడలు ఉపకరిస్తాయని అన్నారు. ఈ దిశగా ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తుండడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. నేటి తరం ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ క్రీడలు, వ్యాయామాలు, యోగా వంటి అభిరుచులను అలవర్చుకుంటున్నారని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ లో సభ్యత్వం అంటేనే ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించబడుతుందని, దీని ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందిస్తానని అన్నారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాగా, నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ కు స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయించేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను కోరగా, జిల్లా పాలనాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా టీజీవోల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు వెంకటరమణ, గంగాకిషన్, భక్తవత్సలం, రాంకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



**రెంజల్, నవంబర్ 16(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గైనీ కిరణ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో క్రీడ వస్తువులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సగ్గు వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువ నాయకుడు గైని కిరణ్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అలాగే మరెన్నో సేవ కార్యక్రమాలు చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలోపాఠశాల బృందం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్,సీనియర్ నాయకులు సాయి బాబా గౌడ్,మాజీ సర్పంచ్ రమేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ లోక . కృష్ణ సల్మాన్ ఏయంసి డైరెక్ట్ శ్రీను సమ్మి హన్మాండ్లు యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శివ కుమార్,దగ్గుల శ్రీకాంత్ గైని సాయిలు భూమేష్ షబ్బీర్ అరుణ్ శరత్ రాకేష్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్:** జక్రాన్ పల్లి మండలం పడకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి చందన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 11న గాంధారిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరిగే 68వ రాష్ట్రస్థాయి ఎసీఎఫ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విద్యార్థినిని పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

## టీపీటీఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ,** : నిజామాబాదు జిల్లా టీపీటీఫ్ ఎన్నికలు శనివారం నగరంలోని శంకభవన్ పాఠశాలలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. మహేందర్ రెడ్డి పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వెనిగల్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూదరి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులుగా బి. మల్లేశం, భారతి, ఇబ్రహీం, కే.గంగా ప్రసాద్, జిల్లా కార్యదర్శులుగా పి.రేణుక, ఎం. సురేష్, నరేందర్, బి. రామకృష్ణ, లను జిల్లా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.







## త్రివేణి సంగమం కు పాదయాత్రగా కదలిన పిట్ల కృష్ణ మహారాజ్ స్వామీజీ.



**రెంజల్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని కందకుర్తి త్రివేణి సంగమాంను శనివారం రోజున మల్లారం లింగేశ్వరా గుట్ట స్వామి పిట్ల కృష్ణ మహారాజ్ స్వామీజీ పాదయాత్ర గా తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో లింగేశ్వరా గుట్ట మల్లారం నుండి కందకుర్తి త్రివేణి సంగమం వరకు పాదయాత్ర గా వెళ్లి గోదారమ్మకు హారతి ఇవ్వడం జరుగుతుందాన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.